మెస్ బిల్లులు భోంచేసినట్లేనా?

● ఎటూ తేల్చని నివేదికలు.. తాజాగా మరో కమిటీ

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం వసతిగృహాల్లో మెస్ బిల్లుల మాయాజాలం నడుస్తోంది. అధికారి ఎవరు వచ్చినా.. బిల్లుల్లో మాత్రం అసలు సంగతి తెలియడం లేదు. విశ్వవిద్యాలయం నిర్వహణలో మొత్తం 19 వసతి గృహాలు ఉన్నాయి. ఇందులో 4200 మంది వరకు విద్యార్థిని, విద్యార్థులు ఉంటున్నారు. వసతిగృహాల సంచాలకుడు ఒకరు ఉండగా 23 మంది కేర్ టేకర్లు, 23 మంది సంయుక్త సంచాలకులు విధులు నిర్వహిస్తున్నారు. కేయూ ఉపకులపతి ఆచార్య కే.ప్రతాపరెడ్డి వసతిగృహాల్లో జరుగుతున్న అక్రమాలు అవినీతిపై ఇప్పటికే మూడు కమిటీలను వేశారు. ఆ కమిటీలు నివేదికలు కూడా అందజేశాయి. తాజాగా కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ ఎం.నవీన్, డా. కె.అనితారెడ్డి, పుల్లూరి సుధాకర్‌లతో సబ్ కమిటీని నియమించారు. ఈ కమిటీ ఏం తేల్చుతుందో చూడాలి.

తేలని మిగులు డబ్బుల లెక్క

ప్రతి నెలా ఖర్చుల తర్వాత మొత్తం ఎంత మిగులు ఉంటుందో అంతే వచ్చేనెల ఓపెనింగ్ బ్యాలెన్స్‌గా చూపించాలి. ఫిబ్రవరిలో రూ. 7,70,000 మిగులు ఉండగా.. వాటిని మార్చిలో ఓపెనింగ్ బ్యాలెన్స్‌గా చూపాలి. కానీ కేవలం రూ. 70వేల వరకే చూపించారు. మిగతా రూ.7లక్షలు ఏమయ్యాయో తెలియదు. ఈ ఏడాది ఫిబ్రవరి నెల బిల్లులను మాత్రమే ప్రకటించారు. మార్చి నుంచి జులై వరకు బిల్లుల వివరాలు ఇంత వరకు ప్రకటించలేదు. దీంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఒకసారి కొన్న సరకులకే రెండు బిల్లులు పెడుతున్నట్లు తెలుస్తోంది.

మచ్చుకు కొన్ని..

ప్రతినెలా విద్యార్థులకు వస్తున్న మెస్ బిల్లులను వసతిగృహాల సంచాలక కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచుతారు. ఇందులో పేర్కొన్న విధంగానే కార్యాలయం రికార్డుల్లో ఉంచాలి. కానీ విద్యార్థులకు చూపుతున్న బిల్లుల్లో, కార్యాలయ రికార్డుల్లో తేడాలు ఉంటున్నాయి. ఇది అవినీతికి ఆస్కారంగా నిలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెల విద్యార్థుల మెస్ బిల్లుల్లో రూ.2500 ఉండగా రికార్డుల్లో మాత్రం రూ.3 వేలుగా పేర్కొన్నారు. దీంతో ప్రతి విద్యార్థిపైనా రూ.500ల లెక్క తేలాల్సి ఉంది.

నిఘా

వసతి గృహాల్లో మాయాజాలం

గతేడాది నవంబరులో ఫార్మసీ ఆచార్యులు ఎన్.ప్రసాద్ ఛైర్మన్‌గా ఒక కమిటీని నియమించారు. ఆయన ఈ ఏడాది ఫిబ్రవరిలో నివేదిక ఇచ్చారు. ఈ నివేదికపైనా సంతృప్తి చెందని ఉన్నతాధికారులు చరిత్ర ఆచార్యులు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య టి.మనోహర్ అధ్యక్షతన మార్చిలో మరో కమిటీని నియమించారు. ఈయన మే లో నివేదికను అందజేయగా.. జూన్‌లో 18 మందికి తాఖీదులు ఇచ్చారు. వారు సమాధానాలు కూడా ఇచ్చారు. ఏమైందో తెలియదు కానీ ఈ నెల మొదటి వారంలో ఆచార్య ప్రసాద్, మనోహర్, వై.వెంకయ్య నేతృత్వంలో మరో కమిటీని వేయగా.. వారు కూడా నివేదికలు ఈ నెల రెండో వారంలో అందజేశారు. తాజాగా పాలకమండలి సభ్యులతో మరో కమిటీ వేశారు. దీంతో వసతి గృహాల్లో జరుగుతున్న మాయాజాలం ఎప్పుడు బయటకు వస్తుందోనని విశ్వవిద్యాలయం వర్గాలు చర్చించుకుంటున్నాయి.

భక్తులకు సులభతర సేవలు

రంగంపేట, న్యూస్‌టుడే: భద్రకాళి దేవాలయంలో భక్తులకు సులభతర సేవలు అందుబాటులోకి వచ్చాయి. అభిషేకం, అర్చన, కుంకుమ పూజ, లడ్డూ, పులిహోర తదితర ప్రసాదాల టిక్కెట్ల కోసం క్యూలైన్‌లో వేచి ఉండాల్సిన అవసరం లేదు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) సహకారంతో డిజిటల్ టికెట్లు, డొనేషన్ కలెక్ట్ మిషన్ ఏర్పాటు చేశారు. శనివారం వర్చువల్‌గా ఎస్బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డీజీఎం ఘన్‌శ్యామ్ సోలంకి ప్రారంభించారు.

నమ్మించి దోచేస్తారు

పెట్టుబడుల పేరిట సైబర్ మోసాలు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతుంటారు. తక్కువ పెట్టుబడి పెడితే మీకు రెట్టింపు వస్తుందని నమ్మబలుకుతారు. స్టాక్‌మార్కెట్‌లో వంద పెడితే రెండింతలు వస్తాయని జనం ఆన్‌లైన్ స్టాక్‌మార్కెట్ వ్యాపారం తమ పంట పండిస్తుందని నమ్ముతారు. అలా వందల రూపాయలతో ఆన్‌లైన్ యాప్ నిర్వాహకులు గాలమేసి తర్వాత లక్షలు, కోట్లలో కొల్లగొడుతారు. తాము పెట్టిన పెట్టుబడి, వచ్చిన లాభాలు పోగొట్టుకొని బాధితులు చివరకు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ తరహా మోసాలెన్ని జరిగినా స్టాక్‌మార్కెట్, మల్టీలెవల్ మార్కెటింగ్, పెట్టుబడులు, ఉద్యోగాల ఉచ్చులో పడి జనం మోసపోతునే ఉన్నారు. వరంగల్ కమిషనరేట్‌లో ప్రత్యేకంగా సైబర్ ఠాణాను సైతం ఏర్పాటు చేశారు. సైబర్ నేరం జరిగిన తర్వాత గంటలోపు 1930కు ఫిర్యాదు చేస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

జిల్లాలో ఇలా..

సంవత్సరం	కేసులు	పోయిన నగదు(రూ.కోట్లు)
2023	1201	35.62
2024	725	21.75
2025	650	22.54
2026	369	14.22

కేసుల నమోదు ఇలా..

☛ హనుమకొండ ప్రశాంత్‌నగర్‌కు చెందిన వ్యాపారి ట్రేడింగ్ కోసం ఆన్‌లైన్‌లో పరిశీలిస్తున్న సమయంలో వెబ్‌సైట్లో ట్రేడింగ్‌కు సంబంధించిన ప్రకటన కనిపించింది. దానిని తెరిచి చూడగా వాట్సప్ గ్రూప్‌లో చేరి ట్రేడింగ్ చేయాలని సూచించడంతో గుర్తు తెలియని వ్యక్తుల మాటలు నమ్మి అందులో చేరి దశలవారీగా సుమారు రూ. 21.31 లక్షలు పోగొట్టుకున్నాడు. తర్వాత సైబర్ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

☛ జనగామ జిల్లాకు చెందిన వ్యక్తి ఏప్రిల్ నెలలో పెట్టుబడుల పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ప్రకటనలు చూసి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభం వస్తుందని గుర్తు తెలియని వ్యక్తులు నమ్మించగా దశల వారీగా గుర్తు తెలియని వ్యక్తులు చూపించిన ఖాతాల్లోకి సుమారు రూ. 82.50లక్షల బదిలీ చేశాడు. కొద్ది రోజుల తర్వాత వారి నుంచి సమాధానం లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

☛ హనుమకొండ బీమారంకు చెందిన వ్యాపారి ఫేస్‌బుక్ ఖాతాల్లో ఎస్‌బీఐ సెక్యూరిటీ పేరుతో ప్రకటన చూశాడు. వెబ్‌సైట్ ద్వారా డబ్బులు పెట్టుబడి పెడితే పెద్ద మొత్తంలో డబ్బులు తిరిగి వస్తాయని నమ్మించారు. దీంతో ఆయన పలువురు వద్ద డబ్బులు తీసుకొని రూ. 80.35లక్షలు వారి ఖాతాల్లోకి ఆన్‌లైన్ ద్వారా మళ్లించాడు. ఎన్ని రోజులైన పెట్టిన డబ్బులు తిరిగి రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

10 నుంచి ఎస్‌జీఎఫ్ఐ క్రీడలు

హనుమకొండ విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈవో జి. నెహ్రూనాయక్ తెలిపారు. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో అండర్-17, అండర్-14 బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలు హనుమకొండ లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో జరుగుతాయని వివరించారు. ఇదివరకు నిర్ణయించిన తేదీలో ఈ నెల 31, సెప్టెంబర్ 1న జరిగే క్రీడలు వాయిదా పడినట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 94406 91688 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కష్టాల్లో కుటుంబం

● అచేతనావస్థలో ఇంటిపెద్ద.. ఆదుకోవాలని వేడుకోలు

ఇంట్లో చికిత్స పొందుతున్న కృష్ణమోహన్‌తో భార్య దివ్య

మానవీయం

నర్సంపేట, చెన్నారావుపేట, న్యూస్‌టుడే: అతడో సగటు మధ్య తరగతి చిరుద్యోగి. అరకొర వేతనంతో భార్యా, ఇద్దరు పిల్లలను పోషిస్తూ.. ఉన్నంతలో ఆనందంగా ఉండేవారు. ఒక రోజు హనుమకొండకు వెళ్లి వస్తుండగా.. జరిగిన ప్రమాదం ఆ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టింది. చెన్నారావుపేట మండలం పాత ముగ్ధుంపురంలో చోటుచేసుకున్న హృదయ విషాదకర ఘటన వివరాలిలా ఉన్నాయి. పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన కొండపర్తి కృష్ణమోహన్ చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. 2024 డిసెంబరులో అదే పాఠశాలలో పనిచేసే సహ ఉపాధ్యాయుడితో కలిసి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై హనుమకొండకు వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా.. మార్గంమధ్యలో దుగ్గొండి మండలం గిర్నిబావి శివారులో ఓ కారు వెనుక నుంచి ఢీ కొట్టడంతో తోటి ఉపాధ్యాయుడు దుర్మరణం చెందగా.. ఆ ప్రమాదంలో కృష్ణమోహన్‌కు కాలు విరిగింది. అప్పటి నుంచి కృష్ణమోహన్ మంచానికే పరిమితమయ్యాడు. చికిత్స నిమిత్తం ఇప్పటి వరకు రూ.10 లక్షలు ఖర్చు పెట్టామని, మరో రెండు సార్లు కాలుకు శస్త్ర చికిత్స (ఆపరేషన్) చేయాలని అందుకు సుమారు రూ.8 లక్షలు అవుతాయని వైద్యులు చెప్పారని అతడి భార్య దివ్య వాపోయారు. ఇప్పటికే చాలా అప్పు చేశామని.. చేతిలో చిల్లిగవ్వ లేదని, ఆపరేషన్ చేయించడం ఎలాగో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఔషధాలకు రోజుకు రూ.10 వేలు అవుతున్నాయని వారానికోసారి గుండె, కిడ్నీ, లివర్, సీఆర్‌పీ పరీక్షలు చేయించడం ఇబ్బంది అవుతోందని.. దయార్ద్ర హృదయులు స్పందించి భర్త శస్త్ర చికిత్సకు సాయమందించాలని వేడుకుంటున్నారు. రెండేళ్లుగా మంచానికే పరిమితమైన భర్తకు సేవలు చేసేందుకు ఇంట్లోనే ఉండటం వల్ల తాను కూడా ఉద్యోగానికి వెళ్లలేకపోతున్నానని, ఎలాంటి ఆస్తులు లేకపోవడంతో పిల్లల చదువులు(బాబు 9వ తరగతి, పాప 8వ తరగతి), భర్త వైద్య ఖర్చులకు చాలా అవస్థలు పడుతున్నట్లు కన్నీటి పర్యంతమయ్యారు.

ఆర్టీసీకి రాఖీ పండగ

హనుమకొండ చౌరస్తా, న్యూస్‌టుడే: ప్రజారవాణా వ్యవస్థ ఆర్టీసీకి రాఖీ పండగ సందర్భంగా ప్రయాణికుల రద్దీతో భారీగా ఆదాయం కలిసొచ్చింది. ఇతర ప్రాంతాల్లో ఉన్న తమ సోదరులను కలిసి రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున ప్రయాణాలు జరగడంతో బస్సులు కిటకిటలాడాయి. ఈ నెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు రీజియన్‌లోని 9 డిపోల పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదాయం వచ్చింది. మూడు రోజుల్లో ఏకంగా 8.62 కోట్ల ఆదాయం సమకూరింది.

15.44లక్షల మంది ప్రయాణికులు: రాఖీ నేపథ్యంలో పండగకి ముందు రెండు రోజులు, పండగ రోజు మొత్తం మూడు రోజుల్లో 12.52 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరగగా 15.44లక్షల మంది రాకపోకలు సాగించారు. ఫలితంగా అనుకున్న మేరకు సంస్థకు ఆదాయం సమకూరింది.

హనుమకొండ బస్టాండులో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

మూడు రోజుల వివరాలు..

తేదీ	తిరిగిన కి.మీ	ఆదాయం	ప్రయాణికులు
26	3,91,916	2,28,75,620	4,27,281
27	4,16,861	2,83,14,190	5,16,877
28	4,44,120	3,50,51,838	6,00000
మొత్తం	12,52,897	8,62,41,648	15,44,158

పండగ నేపథ్యంలో ఈ నెల 26 నుంచే బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ కొనసాగింది. ముఖ్యంగా హనుమకొండ ప్రధాన బస్టాండు నుంచి లక్షలాదిగా ప్రయాణికులు రాకపోకలు సాగించారు. 27, 28 తేదీల్లో అధికారులు ప్రయాణికుల రద్దీ ప్రాంతాలను గుర్తించి మరిన్ని అదనపు బస్సులను నడిపిస్తే ఈ ఆదాయం రూ.10 కోట్లకు చేరేదని ప్రయాణికులు చెపుతున్నారు. సరిపడ బస్సులు లేకపోవడం, రద్దీని గుర్తించి బస్సులు నడుపకపోవడంతో వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. రానున్న దసరా పండుగ సందర్భంగానైనా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపిస్తే సంస్థకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

చదువు కొనేవారే ఎక్కువ

హనుమకొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: సర్కార్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుశితులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం పోషకాలతో కూడిన భోజనం, రెండు జతలు ఏకరూప దుస్తులు, పాఠ్య, రాత పుస్తకాలు, దూర ప్రాంతల నుంచే వారికి రవాణా ఛార్జీలు సైతం చెల్లిస్తున్నా, తల్లిదండ్రులు మాత్రం ప్రైవేట్ పాఠశాలల వైపే మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సగం కంటే తక్కువ మంది విద్యార్థులు ఉంటున్నారని ఇటీవల కేంద్ర విద్యాశాఖ గణాంకాలు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా పరిస్థితిపై కథనం.

● జిల్లాలో ప్రస్తుత యూడైస్ లెక్కల ప్రకారం ప్రభుత్వం, ప్రైవేట్ యాజమాన్య పరిధిలో 847 పాఠశాలల్లో 1,47,298 మంది బాలబాలికలు చదువుతున్నారు. ఇందులో మండల పరిషత్, జిల్లా పరిషత్తు, మోడల్ స్కూల్, కేజీబీవీలు, గురుకులాలు, గిరిజన ఆశ్రమ, బీసీ, మైనార్టీ వేల్ఫేర్, రెసిడెన్షియల్ పాఠశాలలు కలుపుకొని 513 పాఠశాలలు ఉంటే.. అందులో 46,304 మంది అభ్యసిస్తున్నారు. ప్రైవేట్ 334 ఉంటే అందులో 1,00,994 మంది చదువుతున్నారు.

జిల్లాలోని వివరాలు..

యాజమాన్యం	పాఠశాలలు	విద్యార్థులు	సగటు
ప్రభుత్వ	513	46,304	90
ప్రైవేట్	334	1,00,298	302

సగటు ఇలా..

✦ ఈ ఏడాది ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సగటును పరిశీలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో పాఠశాలలో 78 మంది ఉండగా అదే ప్రైవేట్ విద్యా సంస్థల్లో అత్యధికంగా 290 మంది అభ్యసిస్తున్నారు. ✦ గతేడాది మొత్తం 840 పాఠశాలల్లో 1,54,717 మంది విద్యార్థులు అభ్యసించగా 512 ప్రభుత్వ పాఠశాలల్లో 46,520 మంది కాగా, 328 ప్రైవేట్ స్కూల్స్‌లో 1,08,197 మంది ఉన్నారు. ఇందులో సగటును పరిశీలిస్తే ప్రైవేట్‌లో 330 మంది కాగా, ప్రభుత్వ బడుల్లో 91 మంది చదువుకోవడం గమనార్హం.

సీకేఎంలో సీ సెక్షన్‌లే అధికం

ఆసుపత్రికి వచ్చిన గర్భిణులు, బాలింతలు

గిర్మాజీపేట, న్యూస్‌టుడే: వరంగల్ చందాకాంతయ్య స్మారక(సీకేఎం) ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి గర్భిణులు ప్రసూతి కోసం వస్తుంటారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలకు రూ. వేలల్లో ఖర్చవుతుండటంతో పాటు అవసరం లేకుండా డబ్బుల కోసం సీజేరియన్లు చేస్తారనే ఆరోపణల నేపథ్యంలో.. అనేక మంది పేద, మధ్యతరగతి గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేందుకే ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఈ ఆసుపత్రిలో అవుతున్న ప్రసవాల్లో అధికంగా సీ సెక్షన్ ఆపరేషన్ల ద్వారా జరిగిన ప్రసవాలే ఉండడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సాధారణం 39 శాతమే..

సీకేఎం ఆసుపత్రికి ప్రతిరోజు ఓపీ సేవల కోసం 300 మందికి పైగా గర్భిణులు వస్తుంటారు. అందులో సుమారు 20 నుంచి 30 మంది వరకు ప్రసూతి కోసం ఆసుపత్రిలో చేరుతారు. ప్రతిరోజు 10 నుంచి 15 మంది ప్రసవం అవుతారు. వాటిలో చాలావరకు శస్త్రచికిత్స ద్వారా జరగడం ఆందోళన కలిగించే అంశం. తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్యఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదనే ఆరోపణలున్నాయి.

ఏడాది కాలంగా వరంగల్ సీకేఎం ఆసుపత్రిలో మొత్తం 6,174 ప్రసవాలు జరగగా.. అందులో సాధారణ ప్రసవాలు 2,288 ఉండగా.. సీ సెక్షన్ ఆపరేషన్లు 3,886 ఉన్నాయి. సాధారణ ప్రసవాలు 37 శాతమే.

తల్లీబిడ్డకు ఇబ్బందే..

సీ సెక్షన్ ఆపరేషన్ ప్రసవాల్లో తల్లీబిడ్డలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శస్త్రచికిత్స ద్వారా జన్మించిన పిల్లల్లో రోగనిరోధకశక్తి సన్నగిల్లడం, శ్వాసకోశ, అర్జీల సమస్యలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. సీజేరియన్ కేసుల్లో మాతృ మరణాలు అధికంగా ఉంటున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

అత్యవసర పరిస్థితుల్లో వస్తూ..

గర్భిణి, గర్భంలోని శిశువు ఆరోగ్య పరిస్థితుల ఆధారంగా తప్పనిసరి పరిస్థితుల్లోనే.. శస్త్రచికిత్స ద్వారా ప్రసవాలు చేస్తున్నట్లు సీకేఎం ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు. చాలా వరకు గర్భిణులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటూ.. అత్యవసర పరిస్థితుల్లో సీకేఎం ఆసుపత్రికి వస్తుండటంతోనే సీ సెక్షన్‌ల సంఖ్య పెరుగుతుందని చెబుతున్నారు.

ఏమిటీ విచిత్రం?

కలెక్టరు ఫొటో తారుమారు

వేదికపై కలెక్టర్ పేరుతో ఉన్న మరొకరి ఫొటో

కొత్తవాడ, న్యూస్‌టుడే: హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన బ్యాడ్మింటన్ కోర్టుల పునఃప్రారంభ కార్యక్రమం వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదానికి దారితీసింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ ఫొటోకు బదులుగా మరో వ్యక్తి ఫొటో ముద్రించడంతో అందరూ కంగుతిన్నారు. హనుమకొండ కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయ్ అని రాసి. . ఫొటో వేరే మహిళది ముద్రించడంపై కార్యక్రమానికి వచ్చిన క్రీడాకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పలు విధాలుగా మాట్లాడుకున్నారు. ఈ విషయంలో హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి కొత్త ప్రశాంత్‌పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐ ఫొటో అని అధికారులు సమర్థించుకునే ప్రయత్నం చేయగా.. మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారుల ఫొటోలు ముద్రించొద్దని గతంలో కలెక్టర్ సూచించినా.. పట్టించుకోకపోవడం గమనార్హం. ఇదే ప్రాంగణంలో అతిపెద్ద బ్యానర్‌గా డీవైఎస్‌వో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం మరో వివాదానికి దారితీసింది. దీనికితోడు వరంగల్ ఎంపీ కడియం కావ్య ఫొటో లేకపోవడం చర్చనీయాంశమైంది.

ప్లాటు అమ్మబడును
హసన్‌పర్తి (గ్రా & మం)
జిల్లా హన్మకొండలో గలదు
Contact: 6281857843

ITI SPOT ADMISSIONS
ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల ప్రకారం సం॥రమునకు రూ. 16,500/- మాత్రమే. ఈ క్రింది కోర్సులలో ప్రవేశం గలదు. 1) ఫిట్టర్, 2) ఎలక్ట్రానిక్ మెకానిక్ 3) ఎలక్ట్రిషియన్ 4) ప్లంబర్ 5) డీజిల్ మెకానిక్. 6) డ్రాఫ్ట్‌మెన్ సివిల్.
నోట్: COPA (కంప్యూటర్) కోర్సు 1 సం॥కు రూ. 13,200/-లు మాత్రమే.
మిగతా వివరాలకు
మార్కోని ITI, నల్లగొండ
శ్రీ శారద ITI, మిర్యాలగూడ
Cell: 98482 45036, 94900 97071, 94404 05112

ది కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు లి., కరీంనగర్
రి.నెం. 1123/టి.డి. తేది: 29-08-2026
ప్రధాన కార్యాలయము: కరీంనగర్, బ్రాంచిలు: జగిత్యాల, మధురానగర్ (గంగాధర X రోడ్)
మహాజన సభ (సర్వసభ్య సమావేశము) నోటీసు
ది కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు లి., కరీంనగర్ యొక్క మహాజన సభ (సర్వసభ్య సమావేశము) తేది: 13-09-2026 ఆదివారం రోజున ఉదయం 11-00 గం॥లకు శ్రీ గడ్డం విలాస్‌రెడ్డి, పి.ఐ.సి. ఛైర్మన్ గారి అధ్యక్షతన డా॥ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియం, కరీంనగర్ నందు జరుపబడును.
కావున బ్యాంకు గౌరవ సభ్యులు ఈ 'మహాజన సభ' సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.
చర్చనీయాంశములు:
1. 2025-2026 సంవత్సరము (01-04-2025 నుండి 31-03-2026)నకు చెందిన లావాదేవీలను మరియు ఆడిటెడ్ ఆస్తి అప్పుల పట్టిక మరియు లాభ నష్టముల పట్టిక ఆమోదం గురించి.
2. తేది: 01-07-2025 నుండి 31-08-2026 వరకు సభ్యత్వము నూతనముగా చేర్చుకున్న మరియు విరమించుకొన్న వారి వాటా ధనమును ఆమోదించుట గురించి.
3. 2026-2027 సం॥నకు స్టాట్యుటరీ ఆడిటర్ నియామకం ఆమోదం గురించి.
4. 2027-2028 అంచనా బడ్జెట్ ఆమోదము గురించి.
5. ఇతరములు అధ్యక్షుల వారి అనుమతితో.
పాలకవర్గము వారి అనుమతితో...
ఇట్లు, **నునుగొండ శ్రీనివాస్,** ముఖ్య కార్యనిర్వహణ అధికారి
కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., కరీంనగర్



మురుగ్గా పునర్నిర్మాణ పనులు

విజయగణపతి ఆలయం వద్ద కాంక్రీటు పనులు

కాళేశ్వరం, న్యూస్‌టుడే: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఆలయ రాతి పునర్నిర్మాణాల్లో అధికార యంత్రాంగం వేగం పెంచింది. ఒకవైపు మట్టి తీస్తూనే.. మరోవైపు నిర్మాణాల కోసం గుర్తులు పెడుతూ, ఇంకోవైపు ఆయా నిర్మాణాలను చేపడుతోంది. తొలి పూజలు అందుకునే వినాయకుడు కొలువై ఉండే విజయ గణపతి ఆలయ నిర్మాణాలకు శనివారం కాంక్రీట్ పనులు చేపట్టింది.

● కాళేశ్వర క్షేత్ర మూలవిరాట్ ఆలయం పనులను ప్రారంభించారు. ఇన్ని రోజులు ద్విలింగాలకు రక్షణ కవచం చుట్టూరా నాలుగు పురాతన స్తంభాలు ఉండగా, ఆర్కిటెక్చర్ విభాగం ఇంజినీరు, స్థపతి, ఆలయ ఈవో మహేశ్ సమక్షంలో వాటిని తొలగించారు. అనంతరం గర్భగుడి నిర్మాణాల కోసం చుట్టూ తవ్వకాలు చేపట్టారు.

శిలా సంపద లభ్యమయ్యేనా?

కాళేశ్వర క్షేత్రం నాలుగు నందులు, నాలుగు రాజగోపురాలు మాదిరి ద్విలింగాలకు చుట్టూ నాలుగు స్తంభాలు ఉండడం విశేషం. నాలుగు స్తంభాలను తొలగించడంతో పురాతన స్తంభాలకు పూర్వం నాటి ఆకృతులు ఏమైనా లభిస్తాయోమనని, స్తంభానికి ఉన్న కంకర, ఇనుప సామగ్రిని తొలగించారు. అయితే ఎటువంటి ఆనవాళ్లు లభ్యం కాలేదు.

ఇక మిగిలింది ద్విలింగాలు

కాళేశ్వర దేవస్థానం ఆలయాలు, ప్రాకారాలు, రాజగోపురాలు తొలగించగా.. ఇక మిగిలింది రక్షణ కవచం చాటున పానవట్టంపై వెలసిన ద్విలింగాలు.. వీటి చుట్టూ ఉన్న నాలుగు స్తంభాలను తొలగించడంతో ద్విలింగాలకు రక్షణ కవచం ఉన్నప్పటికీ.. భద్రత కల్పించాల్సి అవసరం ఎంతైనా ఉంది.

(c) eenadu

ఆలయ సమాచారం

✦ భద్రకాళి ఆలయంలో ఆదివారం ఉదయం 5.30 గంటలకు అమ్మవారికి అభిషేకం ఉంటుంది. ఉదయం 9 గంటల నుంచి మహా మండపంలో విశిష్ట కుంకుమార్చనలు జరుగుతాయి. సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తికి పల్లకీ సేవ ఉంటుంది. ఉదయం 7 నుంచి రాత్రి 8.30 గంటల వరకు సర్వ దర్శనాలుంటాయి.

✦ హనుమకొండ వేయిస్తంభాల ఆలయంలో ఆదివారం ఉదయం 5.30 గంటల నుంచి సామూహిక రుద్రాభిషేకాలు జరుగుతాయి. శ్రావణ మాసం ప్రత్యేక పూజలుంటాయి. ఉదయం 6 గంటల నుంచి అర్చనలు. ఉదయం 7 నుంచి రాత్రి 8.30 గంటల వరకు సర్వ దర్శనాలు ఉంటాయి.

✦ హనుమకొండలోని చారిత్రక హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో శ్రావణ మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం 5.00 గంటలకు పరివార దేవతామూర్తులకు అభిషేక కార్యక్రమం జరుగుతుంది. ఆదివారం ఉదయం 7.00 గంటల వరకు మహా మంగళహారతి 7.15 గంటల నుంచి కుంకుమార్చన, పుష్పార్చన అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల వరకు భక్తులకు సర్వ దర్శనాలుంటాయి. విరామం అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు సర్వదర్శనం ఉంటుంది.

✦ కాళేశ్వర క్షేత్ర ఆదిముక్తీశ్వర బాలాలయంలో ఆదివారం ఉదయం 5.30 గంటలకు ద్విలింగాలకు మహాన్యాస రుద్రాభిషేకం, ఉదయం 8 నుంచి రూ.వెయ్యితో ప్రత్యేక అభిషేకాలు, 10.30 గంటలకు శుభానంద, ముక్తీశ్వర స్వామికి నిత్య కల్యాణం, రాత్రి 7 నుంచి జ్ఞాన సరస్వతీ ఘాట్ వద్ద కాళేశ్వరం అర్చకుల త్రిహారతి, రాత్రి 8 గంటలకు ఆలయ ద్వార బంధనం.

– న్యూస్‌టుడే, రంగంపేట, హనుమకొండ సాంస్కృతికం, కాళేశ్వరం

అందుబాటులోకి ఈతకొలను

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి సంస్థ(డీఎస్‌ఏ)కు చెందిన ఈతకొలను నగర ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. సుదీర్ఘకాలంగా మరమ్మతులు పూర్తి కావడంతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. దీంతో ఈత క్రీడాకారులు, ఔత్సాహిక యువత, చిన్నారులకు 50 మీటర్ల పొడవుగల ఈతకొలను సిద్ధమైంది. గతంలో స్విమ్మింగ్‌పూల్ ప్రధాన గోడలకు బీటలు రావడంతో మూతపడిన విషయం తెలిసిందే. తాజాగా ప్రధాన ఈతకొలను, బాలల కోసం లర్నింగ్ పూల్ అందుబాటులోకి వచ్చాయి.

జాతీయ క్రీడా దినోత్సవం రోజు: సుమారు రూ.50 లక్షల నిధులు కేటాయించి డీఎస్‌ఏ ఈతకొలనులో పనులు చేపట్టారు. జులై నెలలోనే చాలా వరకు మరమ్మతులు పూర్తి చేశారు. పలుమార్లు ట్రయల్‌రన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మరమ్మతులు పూర్తి చేయడం, ట్రయల్ రన్స్ విజయవంతంగా ముగించడంతో నగర ప్రజలకు ఆదివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. డీఎస్‌ఏకు ప్రధాన ఆదాయ వనరుగా ఈతకొలను ఉంది.

రుసుంల వివరాలు..

అడ్మిషన్ ఫాం: రూ.200

	● 12 సంవత్సరాల పైబడిన వారికి.. (రూ.లలో..)	● 12 సంవత్సరాల్లోపు వారికి..
అడ్మిషన్ ఫీజు	1500	1000
నెలవారీ చెల్లింపులు	1500	1000

సమయపాలన

ఉదయం: ☛ 6 గంటల నుంచి 6.45 ☛ 6.45 నుంచి 7.30 ☛ 7.30 నుంచి 8.15

సాయంత్రం: ☛ 4 గంటల నుంచి 4.45 (మహిళలకు మాత్రమే) ☛ 4.45 నుంచి 5.30 ☛ 5.30 నుంచి 6.15 వరకు

వారికి రెండేళ్లు ఉచితం

నిబంధనల మేరకు ఈతకొలను పర్యవేక్షణకు అధికంగా ఖర్చు అవుతుందని ఆ కారణంతోనే రుసుములు పెంచినట్లు అధికారులు తెలిపారు. ఈత నేర్చుకోవడానికి సురక్షితమైనది ఈతకొలను. 8ఏళ్ల వయసు నిండిన బాలబాలికలు ఈత నేర్చుకోవచ్చని, ఈతకొలను పోటీల్లో జాతీయస్థాయి పతకాలు సాధించిన క్రీడాకారులకు రెండు సంవత్సరాలు ఉచితంగా ప్రవేశం కల్పిస్తామని కోచ్ రాయబారపు నవీన్ తెలిపారు.

'ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో...

- సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!'
- నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

హనుమకొండ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు' పెళ్లిపందిరి.నెట్ అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. హనుమకొండ బాలసముద్రంలోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు దిగువన పేర్కొన్న వాట్సప్ నెంబర్లకు పంపవచ్చు. మరిన్ని వివరాలకు 83744 45190, 91543 40820 చరవాణి నంబర్లలో సంప్రదించవచ్చు.

నోట్: ఈ శ్రావణంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో..

☛ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్(మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం)

☛ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్టులు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

రైలింజన్‌లో జీఎం ప్రయాణం

ప్రయాణం చేస్తూ తనిఖీ నిర్వహిస్తున్న జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

కాజీపేట, న్యూస్‌టుడే: సకల సౌకర్యాలు కలిగి ఉండే జీఎం ప్రత్యేక రైలును కాదని సికింద్రాబాదు రైల్వే స్టేషన్ నుంచి కాజీపేట వరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైలు ఇంజన్‌లో ప్రయాణం చేశారు. శుక్రవారం రాత్రి ఆయన సికింద్రాబాదు నుంచి కాజీపేట వరకు ఫుట్ ప్లేట్ తనిఖీ(రైలు ఇంజన్‌లో ప్రయాణిస్తూ) చేశారు. మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఇంజన్‌లో ప్రయాణిస్తూ లోకో పైలట్ల పనితీరు, సిగ్నల్స్ స్పష్టత, ఓవర్‌హెడ్ ట్రాక్షన్, రైలు పట్టాల పరిస్థితి, హెచ్చరికలు, గేట్‌మెన్‌ల పనితీరు, వారు లోకో పైలట్, ట్రైన్ మేనేజర్లు(గార్డు) ఇస్తున్న సిగ్నల్స్‌కు స్పందిస్తున్న తీరు, వేగ పరిమితి, మాస్టర్స్ పాయింట్స్‌మెన్‌ల అప్రమత్తతను పరిశీలించారు. సుమారు రెండున్నర గంటలు ఆయన రైలులో నిలబడి ప్రయాణం చేశారు. శనివారం సాయంత్రం కాజీపేట నుంచి హడప్సర్ రైలులో తిరుగు ప్రయాణం చేస్తూ స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. రైలు ప్రయాణంలో నిర్దేశించిన సమయంలో కొంత ఆలస్యం జరుగుతుందని దీనిని నివారించడానికి సూచనలు, సలహాలను సంబంధిత విభాగ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఆయనతోపాటు డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణ, డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన'

సూరారంలో దరఖాస్తు పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం, దండేపల్లి, వీరనారాయణపూర్, వల్లభాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో పల్లెపల్లె ప్రజాపాలన కార్యక్రమాల్లో భాగంగా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అర్హులైన వారందరు ఓటర్ల నమోదు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరుతడి పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు పొందవచ్చునన్నారు. పొలాల వద్ద సేద్యం కుంటలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించి, స్టీల్ పాత్రలు వినియోగించాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ శేషాద్రి, ఆర్డీవో వెంకటేష్, డీఆర్డీవో శ్రీను, ఏడీఏ ఆదిరెడ్డి, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏపీఎం కవిత, ఏపీవో అనిత, సర్పంచులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఒప్పంద కండక్టర్ల వినతి

ఎల్కతుర్తి: తమను అన్యాయంగా తొలగించారని 90 మంది ఒప్పంద ఆర్టీసీ కండక్టర్లు ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్‌లో శనివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించారు. ఉమ్మడి జిల్లాలో 300 మంది ఒప్పంద కార్మికులు ఉండగా ఈ నెల 21న 90 మందిని తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులను కలిసి ఎందుకు తొలగించారని అడిగితే పట్టించుకోవటం లేదన్నారు. తమను తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని కోరారు.

నీట్ కేంద్రాల వద్ద బీఎన్‌ఎస్‌ఎస్ 163 అమలు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరిగే నీట్ (పీజీ) కేంద్రాల వద్ద బీఎన్‌ఎస్‌ఎస్ 163 అమల్లో ఉంటుందని సీపీ ఎన్. శ్వేత ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండవద్దని సూచించారు. సమావేశాలు, ర్యాలీ, ధర్నాలు, డీజేలు, మైకులు, ఊరేగింపులు, ప్రచారాలు నిర్వహించవద్దన్నారు. పరీక్ష సమయంలో సమీపంలోని ఇంటర్‌నెట్, జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తును నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హస్తినాపురం కాలనీలో చోరీ

37 గ్రాముల బంగారం, 14 తులాల వెండి అపహరణ

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: మహబూబాబాద్ పట్టణంలోని హస్తినాపురం కాలనీలో బ్యాంకు ఉద్యోగి ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన శనివారం వెలుగు చూసింది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అజ్మీర హిమసాగర్ ఇంట్లోకి అర్ధరాత్రి దొంగలు చొరబడి బీరువాలోని 37 గ్రాముల బంగారు ఆభరణం, 14 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ. మూడు వేల నగదును అపహరించారు. తెల్లవారు జామున లేచి చూసే వరకు బీరువా తెరిచిఉండటంతో పాటు సామగ్రి చిందర వందరగా పడి ఉన్నాయి. పట్టణ పోలీసులకు సమాచారాన్ని అందించగా పట్టణ ఎస్సైలు జి.ఉమ, వెంకటేశ్వర్లు క్లూస్ బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని వేలి ముద్రలు సేకరించారు. ఎస్సై బషీరుద్దీన్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పట్టణ సీఐ అంజలి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

తాడ్వాయి, న్యూస్‌టుడే: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం అందుగుల గూడెంకు చెందిన కుంజ ప్రభాకర్ (40) గోవిందరావుపేట మండలంలోని పస్రాకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. తాడ్వాయి మండలం లింగాల గ్రామం దాటిన తర్వాత మూల మలుపు వద్ద అదుపుతప్పి రహదారి పక్కనున్న గుంతలో పడిపోయారు. ప్రభాకర్ తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు గమనించి అదే సమయంలో అటుగా వస్తున్న ఓ ప్రైవేటు వాహనంలో ములుగు జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. మృతుని బంధువు మద్దెల సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.

చికెన్ ధరలు

(కిలో వెల రూపాయలలో)

వెన్‌కాబ్	
ఫాం:	117
రిటైల్:	144
డ్రెస్డ్:	223
స్కిన్‌లెస్:	252

చనిపోయిన వృద్ధురాలికి స్మార్ట్‌రేషన్ కార్డు

చెన్నారావుపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్‌కార్డులను చనిపోయిన వ్యక్తులకు కూడా పంపిణీ చేస్తున్నారని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన అడుప లసువమ్మ 2022 మార్చిలో మృతిచెందారు. రేషన్‌కార్డులో లసువమ్మ ఒకరే లబ్ధిదారులుగా ఉన్నారు. ఆమె మృతిచెందినా.. స్మార్ట్ రేషన్‌కార్డు మంజూరు కావడం పట్ల పలువురు గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన వారికి స్మార్ట్ రేషన్‌కార్డులను ముద్రించి, ప్రజాధనం దుర్వినియోగం చేయొద్దని కోరుతున్నారు.

☛ ఈ విషయమై తహసీల్దార్ అబిద్ అలీని వివరణ కోరగా.. పాత రేషన్‌కార్డుల సమాచారం ప్రకారం స్మార్ట్ రేషన్‌కార్డులను ముద్రించామన్నారు. చనిపోయిన వారి పేర్లపై ముద్రించిన స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేయకుండా.. అధికారుల వద్దనే ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

బెంగళూరులో వెంకయ్యనాయుడితో సమావేశమైన సీతారాంనాయక్

బంజారాల హక్కుల పరిరక్షణకు మాజీ ఉప రాష్ట్రపతితో భేటీ

దోర్నకల్, న్యూస్‌టుడే: దేశంలో బంజారాల హక్కుల పరిరక్షణకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడితో మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ శనివారం బెంగళూరులో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన హథీరాం బావాజీ మఠంపై బంజారాల వారసత్వ ఆధ్యాత్మిక హక్కులను దూరం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను నివేదించారు. బంజారా సమాజ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడానికి చొరవ చూపాలని అభ్యర్థించారు. దీనిపై వెంకయ్యనాయుడు సానుకూలంగా స్పందించారని, ఆయా అంశాలపై సమగ్ర నివేదిక అందించాలని కోరినట్లు తెలిపారు. వెంకయ్యనాయుడిని కలిసిన వారిలో మాజీ మంత్రి బాబురావు చౌహాన్, బాదావతు తారాచంద్‌నాయక్, ధనుంజయ్‌నాయక్ ఉన్నారు.

విద్య, వైద్యం, క్రీడలకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చిత్రంలో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, అధికారులు

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం హనుమకొండ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో బ్యాడ్మింటన్ కోర్టును ఎంపీ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పించి వరంగల్‌ను క్రీడా హబ్‌గా తయారు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భారాస పాలనలో వరంగల్ వెనుబడిపోగా.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో వరంగల్ అభివృద్ధి 20 ఏళ్లు ముందుందన్నారు. ఇటీవల భారాస మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే హనుమకొండలో నిరసనకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి ప్రజలు ముందు ఉందని, పశ్చిమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని భారాస నాయకులను ప్రశ్నించారు.

☛ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ స్ఫూర్తిగా క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సుమారు రూ.కోటిన్నర నిధులతో ఈతకొలను, షటిల్ కోర్టులను మరమ్మతులు చేయించామని డీవైఎస్‌వో ప్రశాంత్ వివరించారు. కార్యక్రమంలో పింగిళి రమేశ్‌రెడ్డి, ఏసీపీ జితేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కైలాస్‌యాదవ్, స్వామిచరణ్, స్విమ్మింగ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

కోటక్ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు గృహిణిలు, ప్రైవేట్, రిటైర్డ్ ఉద్యోగస్థులు, మార్కెటింగ్ అనుభవం గల వారు కావలెను నెలకు 25-40 వేలు సంపాదించవచ్చును Age: 30-75, Qul : 10th Cell : 9908765721, 9908926149.

శ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

FOR SALE

HNK KU క్రాస్ రోడ్& ఎర్రగట్టు గుట్ట బిజీ ఏరియాలో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న టీకేఫ్/హోటల్ అమ్మబడును. సంప్ర: 9505556600, 8309953512

EDUCATION

Ekashila ITI జనగాం లో స్పాట్ అడ్మిషన్స్ కలవు. చివరితేది 04-09-2026 వరకు ట్రేడ్స్ ఎలక్ట్రీషియన్స్/ ఎలక్ట్రానిక్స్/ డీజిల్‌మెకానిక్ సంప్ర|| 8639936615, 9848470667.

TO BOOK YOUR CLASSIFIED
5 lines Advt.
B/W Rs. 430/-
Colour Rs. 495/- only
★ GST 5% అదనం
For Advertisement Enquiry
Please Contact to
80080 01791
80086 95558
80085 59193

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

HEALTH & CARE

HOMEOPATHY

ఎంతటి అసాధ్యమైన వ్యాధులకైనను హోమియో వైద్యచికిత్సకై సంప్ర: 36 స||ల Exp. డా|| CH.జితేందర్ BHMS శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్ Opp: న్యూబస్టాండ్ HNK. ✆ 9849117394

REAL ESTATE

FLAT FOR SALE

Hanamkonda Near NIT 2 BHK Flat 1035 Sft, E/F, Second Floor, Car Parking For Sale. Contact: 9440688833

సూర్యకల టవర్స్ బృందావన్ కాలనీ రోడ్ నం. 4, గోపాల్పూర్ కళ్ళు మండువా జంక్షన్. న్యూ అపార్ట్మెంట్ 2BHK 30 లాక్స్ & 38 లాక్స్ అమ్మకం ✆ 9701825256

JK రెసిడెన్సి అంబేడ్కర్ భవన్ పోచమ్మగుడి ప్రక్క గాంధీనగర్ ఆర్చ్‌రోడ్ న్యూ అపార్ట్‌మెంట్ E/F 1400 Sft 56 లక్షలు పార్కింగ్‌తో అమ్మకం ✆ 9849066314. HNK.

శ్రీ సాయిక్రాంతి హోమ్స్ F1 206, ఏరియా 1093, కారు పార్కింగ్, అర్జెంట్ అమ్మకం 42 L నెగోషియబుల్ వడ్డేపల్లి పోస్టాఫీస్ రోడ్డు ✆7794905751, 7893457031.

హన్మకొండ టీచర్స్ కాలనీ-2లో 2BHK ఫ్లాట్ & తొర్రూరు రామకృష్ణ టాకీస్ రోడ్డులో E/S 219 గ||లు అమ్మకానికి కలదు. ✆ 8341368328, 9059973792.

HOUSE FOR SALE

2BHK House, 133 Sq.Yds, East-West Facing 16 Ft Road. Beside Amrutha Theatre, Sudhanagr, Hanamkonda. For Details ✆ 8712764919

House for Sale: 2BHK independant, West Face, 160 Sq.yards, Built up area 1150 SFT, H.No. 1691 Near community hall. contact : 7620855960 , 7709810489

HNK Busstand Comm Property Sale 98 Sq. E/F 1.55Cr Final 4Stairs Building Rental income 80,000, 2900 PerYds Oglapur 1820 Main Rd bit ✆ 9440522446.

Hasanparthy (Mandal) Hanamkonda Near Narayana Theater 300 Sq. Yrds East Facing G+2, Independent House for Sale (No-Brokers) Call: 9959735352.

HNK KU-1st గేట్‌కు ఎదురుగా రోడ్‌కు 2వ లైన్‌లో 220 Sq Yds (5800 SFT) గల కొత్త డూప్లెక్స్ ఇల్లు అమ్మబడును. సంప్ర: 9848419848.

365 Sq.Yds., నార్త్ ఫేస్ డుప్లెక్స్ హౌజ్ అమ్మబడును.సంప్ర|| భీమారం, సీతారామంజనేయ గుడి, చాణక్యపురి కాలనీ, HNK-కరీంనగర్ మేన్‌రోడ్‌కు # 9849322219

HNK శ్రీరాం కాలని 147 Sq.Yds 2550Sft గల కొత్త డూప్లెక్స్ ఇల్లు అమ్మబడును. Raj Hotel (హంటర్‌రోడ్) నుండి 5 ని||ల డ్రైవ్ ✆ 9959342889

HNK కుమార్‌పల్లి కూరగాయల మార్కెట్ వెనుక 3 అంతస్తుల బిల్డింగ్ 2& 3 BHK తూర్పు ఫేస్ గల ఇల్లు అమ్మకం.సంప్ర: 9000279471,9440430326.

ఇండిపెండెంట్ నూతన గృహములు హన్మకొండలో సుమారు 100 నుండి 300 వరకు చ.గ.లలో నిర్మించినవి అమ్మకమునకు కలవు. కన్సల్టెన్సీ ✆ 9533243989.

వరంగల్ ASM కాలేజ్ లైన్‌లో జన్మభూమి జంక్షన్ దగ్గర 230 చ||గ|| 2BHK మోడల్ ఇల్లు అమ్మబడును ✆ 8074420698.

హన్మకొండ కోర్టుగేట్ ఎదురుగా 200 గజాల G+1 కమర్షియల్ & తొర్రూర్‌లో 450 గజాల G+1 ఇల్లు అమ్మబడును. సంప్ర: 8982129129.

House For Sale
మంచి ఆర్కిటెక్చరల్ డిజైన్‌తో ఇండిపెండెంట్
Luxurious Building in 300 Sq. Yds, Plot in Prime Location, Road No. 9, Advocates Colony, Hanamkonda. Ground Floor with Two Single Bed Room Portions; First & 2nd Floor Duplex House with 3 Bed - 4 Bath, Two Full Sized Balconies, Wardrobes, Modular Kitchen, Marble Flooring, Surveilliance System, etc., Contact/ Whatsup:
9550398128

LAND FOR SALE

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

జనగాం-హుస్నాబాద్ హైవే దగ్గరలో 1.35 ఎకరం ఎర్ర నేల తూర్పు ఫేసింగ్‌తో 600ft పొడవు 150ft వెడల్పుతో బోర్ &జాలీ ఫెన్సింగ్‌తో అమ్మబడును.పౌల్ట్రి ఫామ్స్/ ఏ ఫామ్ కైనా/ఏ తోటకైనా అనుకూలం. ✆ 8019095973.

MANGO FARM for sale
12.5 Acres,
RTC Bus Route Road,
Near SIDDIPET- MUSTABAD
"T" JUNCTION,
WITH 3 BORE WELLS.
TOTAL FENCING
PH:9391515600

6.32 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు పెంచికలపేట (V) ఆత్మకూర్ (M) వరంగల్ (D) per Acre Rs.45 Lacks సంప్ర: 9177272717

PLOT FOR SALE

Rampur, Madikonda, Open Plots, Gated Community, KUDA/GWMC Layout Direct Owner. Bookings Open, @ 9000/- Sq.Yd Ph: 8143841133.

HMDA & RERA Permission Plots at Hyderabad Exit No.10, Tharamathipeta, Very near ORR. Sq.Yd. 15,000/-. Bank Loan. ✆ 8074634557.

HMDA Uppal Bhagayath 200 syd, 36X60, 60ft-Rd, S/F & Medypally D-Mart B/s 321 yd 472 yd PNT-Cly. ✆ 9985191111/ 9393936379.

LRS Paid Plots: 160 sqyds &140 sqyds, West Facing, Sainagar Colony, Komatpally(V) Bhimaram(M) Hanamkonda Dist. 1.5 KM From Komatpally Toll Gate. ✆ 9515365275, 9290177517

WGL, SRR తోట బొడ్రాయి ఎదురు, వాస్తుకు సరిపోయే తూర్పు వీధీపోటు గల 278 చ.గ.ఖాళీ స్థలం 41X61 మార్కెట్‌ధర కంటే గజానికి రూ|| 5వేలు తక్కువకు అమ్మబడును. నోబ్రోకర్స్ ✆ 9000585758

వరంగల్ ఉర్సుగుట్ట దగ్గర 120fts రోడ్డుకు W/F కమర్షియల్ Plot అమ్మబడును. సంప్ర|| 9440709861, 9010871331

HNK, ప్రశాంత్ నగర్, డాక్టర్స్ కాలనీలో 158 Sq.yds (32X46), ఈశాన్యం వీధి పోటు గల ప్లాట్ అమ్మబడును, నో బ్రోకర్స్. సెల్: 9030639936.

వరంగల్ హనుమకొండ, నక్కలగుట్ట కాలనిలో 312 చ.గ. ప్లాటు మల్కాజిగిరి 161 చ.గ.లో G+1 ఇల్లు ప్లాట్లు అమ్ముటకు, కొనుటకు ✆8801380007

హన్మకొండ, కుమార్‌పల్లి మార్కెట్ రోడ్డు, IInd Bit, 240 గజాలు ప్లాట్ with house అమ్మకానికి కలదు. సంప్రదించండి: ✆ 8247778661.

Sq.yd @ 7500/- నుండి 12,500/- వరకు HMDA లేఅవుట్‌లు Near Bibi Nagar, AIIMS & Infosys ✆ 9246375621.

వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కి కేవలం 6 కిలోమీటర్ల దూరంలో కుడా అప్రూవ్ లే అవుట్ ప్లాట్స్ రూ.10,999/- గజం సంప్ర|| 9573689941.

స్టేషన్ ఘన్‌పూర్ DTCP Approved ఫామ్ ప్లాట్స్ లాంచింగ్ ఆఫర్ 10 గ్రామ్స్ గోల్డ్ EMI సౌకర్యం కలదు. ఫోన్: 9642223242.

కేసముద్రం రైల్వేస్టేషన్ & బస్టాండ్‌కు అతి సమీపములో 190 గ., 50 Ft రోడ్ ఫేసింగ్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9848783601, 6305295797

HNK ORR ఎల్కుర్తి జంక్షన్ ప్రక్కన 33'X43',140Sq.Yds N/E ఫేసింగ్ కలిగిన లేఅవుట్ Open ప్లాట్ అమ్మబడును. 9985349526, 9250219250

మడికొండ Opp. కెనరా బ్యాంక్ శ్రీసాయి ఆర్చిడ్ కాలని ప్రక్కన ఇండ్ల మధ్య గల 160, 180& 200 Sq.Yds లేఅవుట్ ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. లోన్ సౌకర్యం. ✆ 9985349526.

SSV INFRA DEVELOPERS
RAGHUNATHPALLY
OPEN PLOTS FOR SALE
READY TO BUILD SHOPS & HOUSES
మెయిన్ రోడ్‌కు ఆనుకొని అన్ని సదుపాయములతో డవలప్‌మెంట్ చేయబడిన వెంచర్‌లో (సి.సి.రోడ్స్, కాంపౌండ్ వాల్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, ట్యాప్ కనెక్షన్ మరియు స్ట్రీట్ లైట్స్) కలవు. బస్టాండ్‌కి, మండల కేంద్రానికి అతి సమీపములో, కమర్షియల్ ప్లాట్స్‌కి 250 నుండి 500 గజములు, సెమీ కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ప్లాట్స్‌కి సుమారు 175 నుండి 300 గజముల మధ్య కలవు. వెంటనే సంప్రదించండి. కాంటాక్ట్:
Ph: 99494 49659

HYD రోడ్‌ఫేసింగ్ చిన్నపెండ్యాల LP రిసార్ట్ ప్రక్కన West 200' రోడ్ కలిగిన 103'X160' = 1831 Sq.Yds కమర్షియల్ ఓపెన్‌ప్లాట్ అమ్మబడును. ✆ 9985349526

హైదరాబాద్ హైవే మడికొండ, రెడ్డి ఫంక్షన్ హాల్, మాస్టర్ జి స్కూల్ బ్యాక్ సైడ్ 250 గజాల లేఔట్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 7396132480.

COMMERCIAL SPACE FOR SALE

భవానినగర్ వడ్డెపల్లి ఆర్చి దగ్గరగా మెయిన్‌రోడ్ ఫేసింగ్ గల 70X67=501 గజాలు కమర్షియల్ భూమి అమ్మబడును. కాల్: 8074589441.

TO LET

2-BHK Flat for rent Grd Floor, 2nd floor Opposite to NIT college prashanthnagar Colony Kazipet. ✆7793959484, 7396273579.

COMMERCIAL

At Hanamkonda Kakaji Colony in Vijaya Kakatiya Elite (Previous Vijaya Talkies) Shutter No-8 For Rent ✆ 7893816749.

300 sft G+2 F/F, office space for rent at 12-1-88, pinnavari street, warangal, contact: 8978967320

TO-LET కమర్షియల్
HNK, కిషన్‌పుర, రోడ్ నెం.4, H.No. 5-10-74, 1st & IInd ఫ్లోర్స్ Each Floor 2500 S.Ft. కాలేజీలకు, బ్యాంకులకు, ఆఫీసులకు మొ||లగు వాటికి కిరాయికి ఇవ్వబడును.
సంప్ర|| 9701818008

JOBS

WANTED
Kakatiya Solar Company హన్మకొండలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్ మరియు టెక్నీషియన్స్ కావలెను. ఉమ్మడి వరంగల్ జిల్లా, నెలకు 15-20 వేలు + Incentives + Allowances. ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
+918500245750,
+918125222834

హైదరాబాద్ సిటిలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయడానికి బ్రాహ్మణ స్త్రీలు కావలెను. జీ|| 25K-30K, భోజనము + వసతి కల్పించబడును. వెంటనే ✆ 9866252220

JOBS
వరంగల్ సర్జికల్స్ & మెడికల్స్‌లో పని చేయుటకు
MARKETING PERSONS కావలెను.
• Two Wheeler Must
Qul: 10th above
VISHAL SURGICALS & MEDICALS
పిన్నవారి స్ట్రీట్, వరంగల్.
Main Branch: నారాయణగూడ, హైదరాబాద్
8099784135

టూవీలర్ సర్వీస్ సెంటర్లో వాహనాలను కడగటానికి, కష్టపడి చేసే అబ్బాయిలు/ ఫ్రెషర్లు కావలెను. జీతం+ ఇన్‌సెంటివ్‌లు కలవు. చిలుపూరి సుజుకి, ములుగు రోడ్, హన్మకొండ. సంప్ర: 9849841155

హనుమకొండలో హౌస్‌కీపింగ్ బాయ్స్ & హెల్పర్స్ బాయ్స్ అర్జెంటుగా కావలెను 9 గం. డ్యూటీ 4 w/o ESI+PF మంచి జీతం. సంప్ర: 9032153413.

MBA చదువుకున్న 3 సేల్స్ మెన్స్ కావలెను జీతం 15,000/- వెంటనే సంప్ర|| 9248032526, 9000910870 . పద్మావతి ఫర్నిచర్ షాప్ శివనగర్.

వరంగల్‌లోని ప్రముఖ బట్టలషాపులో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ (M) కావలెను. Sal:16000+ ESI+PF, 4 W/Off's ✆ 9581251999, 9121831971.

హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, డిగ్రీ లేదా ఇంజనీరింగ్ అర్హతతో పాటు కంప్యూటర్ ఆపరేటింగ్ వర్క్ వచ్చి ఉండాలి. ✆ 8008911611.

వరంగల్ "O" సిటిలో ఇంట్లో వంటచేయుటకు మరియు M.K నాయుడు హోటల్ క్లీనింగ్ చేయుటకు స్త్రీలు మాత్రమే కావలెను. Cont: 9963282785.

Hanamkonda NGO's Colony దగ్గర ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేయుటకు PRO కావలెను. సెల్: 9491233704.

బోటిక్ హెల్పర్ కావలెను. బ్లౌజ్‌హుక్స్ (Hemming) చేయడం, షాప్ క్లీనింగ్ జీతం: అనుభవాన్ని బట్టి 10-15 వేల వరకు, సమయం: 10AM-9.30 PM సంప్ర: 9390112228.

BPCL పెట్రోల్ పంప్‌లో పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. గొల్లపల్లి, యాదవ్‌నగర్, హన్మకొండ. 9059000536, 9849301317

Computer Operator కావలెను. Photoshop వచ్చి ఉండాలి. Salary 12,000. Contact only Whatsapp. 6309019145

ములుగు జిల్లా కేంద్రంలో టూవీలర్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్ కావలెను. సెల్: 9100441825, 9963250946.

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

WANTED
వందేభారత్ DEVELOPER'S 5-Crores Club లో జాయిన్ అవ్వడానికి హైదరాబాద్‌లో ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థ మార్కెటింగ్ సిబ్బందిని ఆహ్వానిస్తుంది
Fortuner Car, Villa, 1 Kg Gold
2 year's Time
✆ 77991 60000

WANTED
Wanted Audio Video Technicians,
Qualification:
Inter or Diploma, + Marketing Person (Degree).
Suntek AV Solutions, HNK
Ph: 9959944899

WANTED
హనుమకొండ, హంటర్‌రోడ్డులోని పెట్రోల్‌బంక్‌లో పనిచేయడానికి పంప్ Operators (M/F) & టాలీ అకౌంటెంట్ కావలెను.
+91 9985340543
+91 9848290109

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 8096770770/ 9985601234.

రిషిక్ ఎంటర్‌ప్రైజెస్ హనుమకొండ షాప్ నందు పనిచేయుటకు HNK లోకల్‌గా ఉండే మేల్/ ఫిమేల్ వర్కర్ కావలెను.వయసు 35 సం||రాల లోపు 8309157685.

WANTED
హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నం దగ్గరలో ఉన్న మా ఫామ్ ల్యాండ్ లో రెండు కుటుంబాలు ఉన్నాయి. వారు వివిధ రకాల పనులు చేస్తుంటారు.
ఆ కుటుంబాలు చేసే పనులు సూపర్‌వైజ్ చేయడానికి ఒక ఇంచార్జ్ కావాలి.
నెలకు జీతము 30,000.
వయస్సు 25 నుండి 40 సం|| లు.
అర్హత - ఇంటర్మీడియట్.
ఏదైనా రంగంలో ఇంచార్జ్ కానీ సూపర్వైజర్ గా కానీ పనిచేసిన అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీలు 31-08-26, 01-09-26 & 02-09-26, టైమింగ్స్: ఉ. 10 నుండి 6 సా.
ఇంటర్వ్యూ కొరకు ఫోటోలు తీసుకొని రాగలరు.
సంప్రదించండి : కామినేని హాస్పిటల్ దగ్గర, సూర్యోదయ కాలనీ, L.B.నగర్, హైదరాబాద్. Ph. 7842226933.
Mail : hradmin@sribalajiads.in

FACULTY/ TEACHERS

Wanted P.E.T for a high school near Alankar, HNK. Ph: 9618130671, 7702994750

Wanted Primary English Teacher and Computer Teacher for a reputed English Medium High School ✆ 6300522259, 8686111474.

Wanted Teacher Hindi V to X Maths (For X) 1 Period zero Hours, Salary Negotiable. St. George High School (E/M), Kadipikonda, Kazipet, HNK ✆ 9949443875.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ధర్మసాగర్, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పారం, వేలేరు మండలం సోడషపల్లి శివారుల్లో 5 నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణాలకు ప్రతిపాదనలను, భూమికి సంబంధించిన సర్వే వివరాలను 15 రోజుల్లో సిద్ధం చేసి ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. శనివారం ముప్పారం, సోడషపల్లి శివారుల్లో ప్రస్తుతం ఉన్న గోదాములను వరంగల్ ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఎర్ర ప్రియాంక, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ముప్పారం శివారులో ప్రభుత్వ భూమి ఎంత ఉంది, అందులో మోడల్ స్కూల్ కోసం, ప్రస్తుతమున్న గోదాంకు ఎంత భూమిని కేటాయించారు, మిగతా భూమి ఎంత ఉందనే వివరాలను సర్వే చేసి, మ్యాప్‌తో పాటు 5 నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను 15 రోజుల్లో ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గోదాం మైదానంలో ఉన్న

గోదాం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఏఎంసీ ఛైర్‌పర్సన్

జంగిల్ క్లియరెన్స్, విద్యుత్తు సౌకర్యం, తాగునీటి వసతి, వాచ్‌మెన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. దీనిని అభివృద్ధి చేస్తే రైతులకు, ఈ ప్రాంతానికి ఎంతో ఉపయోగం అన్నారు. ఛైర్‌పర్సన్ ఎర్ర ప్రియాంక, వైస్‌ఛైర్మన్ బండి జనార్దన్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, తహసీల్దార్లు భావ్‌సింగ్, కోమి, ఎంపీడీవోలు అనిల్‌కుమార్, కిషన్, సర్పంచులు రేణుక, రమాదేవి, మాచర్ల జ్యోతి, పుట్ట బిల్లా యాదగిరి, ఇతర గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సిమెంటు గచ్చు తొలగించి గ్రానైట్ వేయండి

గిర్మాజీపేట, న్యూస్‌టుడే: వరంగల్ గూడ్స్ షెడ్డును చింతలపల్లికి తరలించడంతో.. ఖాళీగా మిగిలిన స్థలాన్ని వాణిజ్య ప్రయోజనాల కోసం తీర్చిదిద్దాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను శనివారం ఆయన పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ. 25.41 కోట్లతో రైల్వేస్టేషన్‌లో చేపట్టిన పనులు, కల్పించిన సౌకర్యాలను చూశారు. పాత ఫుట్ ఓవర్ బ్రిడ్జి దాటిన తర్వాత ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై వేసిన సిమెంటు గచ్చును వెంటనే తొలగించి, అక్కడ గ్రానైట్ వేయాలని ఆదేశించారు. స్టేషన్‌లోని తాగునీటి కుళాయిల వద్ద పరిశుభ్రత, నీటి స్వచ్ఛతపై రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టరుతో మాట్లాడారు. అనంతరం చింతల్‌పల్లి రైల్వే గూడ్స్ షెడ్డు వద్ద అన్‌లోడింగ్ మాత్రమే చేసి.. లోడింగ్ సదుపాయాన్ని వరంగల్ గూడ్సు షెడ్డు నుంచే అనుమతించాలని గూడ్సు షెడ్డు హమాలీలు రైల్వే జీఎంను కోరారు. సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజరు డా.ఆర్.

ప్లాట్‌ఫాంపై గ్రానైట్ వేయాలని సూచిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

గోపాలకృష్ణన్, వరంగల్ సీసీఐ జాఫర్, సీనియర్ సెక్షన్ ఇంజినీర్, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో.. దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

భద్రకాళి సన్నిధిలో పూజలు

రంగంపేట, ఖిలావరంగల్: ఓరుగల్లు నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన భద్రకాళి అమ్మవారిని శనివారం దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్(జీఎం) సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాజీపేట, వరంగల్ రైల్వేస్టేషన్లలో భద్రకాళి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని జీఎంకు సీనియర్ అసిస్టెంట్ కూచన హరినాథ్, ప్రధానార్చకుడు శేషు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ ఎం. రామకృష్ణారావు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కాకతీయుల కట్టడాలున్న ఖిలా వరంగల్‌కోట ప్రాంతాన్ని దక్షిణమధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. సికింద్రాబాద్ డీఆర్‌ఎం డా.గోపాలకృష్ణన్, కేంద్ర పురావస్తుశాఖ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్, రైల్వే అధికారులు, పోలీసులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)
జులైవాడ 9059585150
కాజీపేటటౌన్ 9885700583
పరకాల 9849211303

పరకాల, న్యూస్‌టుడే: పరకాల పట్టణంలోని సగర వీధిలో మురుగు కాల్వల నుంచి తీసిన చెత్తాచెదారాన్ని కుప్పలుగా రోడ్డుపైనే ఉంచారు. - **మహేందర్‌రెడ్డి, పరకాల**

సమాధానం: పుర సిబ్బందితో చెత్త కుప్పలను తీయిస్తాం. - **సతీష్, మున్సిపల్ జవాను**

స్పందనకు వందనం

పరకాల, న్యూస్‌టుడే: పరకాల పట్టణంలోని సీఎస్ఐ రోడ్డులో మురుగు కాల్వలు నిండుకున్నట్లు స్థానికుడు హరీష్ 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని మున్సిపల్ జవాను మహేష్‌కు తెలపగా ఆయన సిబ్బందితో పేరుకుపోయిన చెత్తను తీయించారు.

నవజాత శిశు, మాతృ మరణాల అదుపే లక్ష్యం

హనుమకొండ చౌరస్తా, న్యూస్‌టుడే: నవజాత శిశువులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతోపాటు శిశు, మాతృ మరణాల రేటును గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా వరంగల్‌లో సెంట్రల్ జోన్ పీడియాట్రిక్స్ సమావేశం జరిగింది. ఛైర్మన్ డాక్టర్ బలరాం ఆధ్వర్యంలో యువ వైద్యులకు ఆరు కీలక అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సీఐఏపీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు బి.సుగుణాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, శేషుమాధవ్, పీఏటీఎస్ ప్రతినిధులు విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, భాస్కర్, శ్రీధర్, వరగంల్ పీడియాట్రిక్ సొసైటీ నాయకులు రమేష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వెంకయ్యని కలిసిన ఉద్యోగులు

కేయూ సర్కిల్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయ నూతన అభివృద్ధి అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆచార్య వై. వెంకయ్యని కాకతీయ యూనివర్సిటీ టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు, ఎస్సీ, ఎస్టీ, సంఘ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. వెంకయ్యని కలిసిన వారిలో ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్, నందయ్య, మెట్టు రవి, బొక్క మొగిళి, కిరణ్, వైబాబు, ప్రేమ్‌సాగర్, నరేష్, ఆనంద్, రాజేష్, రాజు, తదితరులు ఉన్నారు.

ముప్పారం ఆదర్శంగా ఉండాలి

ధర్మసాగర్, న్యూస్‌టుడే: వీబీజీరాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ముప్పారం గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీప్రసన్న తెలిపారు. శనివారం ముప్పారం గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభను సర్పంచి గుంటిపల్లి రేణుక అధ్యక్షతన నిర్వహించారు. అదనపు పీడీ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ.. 317 రకాల పనులు చేపడుతున్నామని, ఆ పనులను చదివి వినిపించారు. ఉపాధి హామీ పనుల్లో సామూహికంగా, వ్యక్తిగతంగా ముప్పారం జిల్లాలోనే ముందంజలో ఆదర్శంగా ఉండాలన్నారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఏఎంసీ ఛైర్‌పర్సన్ ప్రియాంక సమక్షంలో

మాట్లాడుతున్న ఏపీడీ లక్ష్మీప్రసన్న

సర్పంచి రేణుక పుట్టిన రోజు వేడుకను నిర్వహించారు. డీఆర్‌డీవో ఏపీడీ శ్రీధర్, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఇంజినీరింగ్ అధికారి మంజుల, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిఖిల్, అనిల్, ఐసీడీఎస్ అదనపు పీడీ కవిత, ఏవో రాజేష్, ఉపసర్పంచి కుమారస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

నయీంనగర్, న్యూస్‌టుడే: ప్రపంచ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హాకీ క్రీడలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న విద్యార్థులను సత్కరించారు.

పత్తి సాగులో జాగ్రత్తలు పాటించాలి

దామెర, న్యూస్‌టుడే: పత్తి సాగులో పలు జాగ్రత్తలు పాటించాలని ఏఈవో రామకృష్ణ రైతులకు సూచించారు. శనివారం పులుకుర్తి గ్రామంలో పలువురు రైతులకు చెందిన పత్తి పంటను ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని కోరారు. రాజు, చక్రపాణి, భాస్కర్, సీతారాములు తదితరులు ఉన్నారు.

తెలుగు భాషా దినోత్సవం

ఎన్జీవోస్‌కాలనీ, న్యూస్‌టుడే: తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వడ్డేపల్లిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ కళాశాల గ్రంథాలయానికి తెలుగు భాషకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి

'ఈనాడు' కథనం ఆధారంగా న్యాయమూర్తికి ఫిర్యాదు

వరంగల్ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: హనుమకొండ కొత్త బస్‌స్టాండ్ వద్ద ఉన్న కూడలిలో ప్రైవేటు వాహనాలను నియంత్రించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలంటూ హనుమకొండ జిల్లా న్యాయసేవాధికార సంస్థలో న్యాయవాది వీరమల్ల వెంకటేశ్వర్‌రావు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 1న 'ఆర్టీసీ ఆదాయానికి 'ప్రైవేటు వాహనాలతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు' శీర్షికతో 'ఈనాడు' లో ప్రచురితం అయిన కథనానికి న్యాయవాది స్పందించారు. ఈ విషయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవటంతో స్వయంగా ఆయన ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, రీజనల్ మేనేజర్, ఆర్టీఏ అధికారి, నగరపాలక కమిషనర్, పోలీసు కమిషనర్‌తో సహా ఇద్దరు కలెక్టర్లను ప్రతి వాదులుగా చేర్చుతూ ఫిర్యాదు చేశారు. నెల రోజుల నుంచి సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించాలని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జికి అందజేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

వెట్టిచాకిరీ నుంచి అయిదేళ్ల బాలుడికి విముక్తి

నెల్లూరు కలెక్టర్ చొరవతో తల్లిదండ్రుల చెంతకు బాలుడు

మనుబోలు, న్యూస్‌టుడే: వెట్టి చాకిరీలో చిక్కుకున్న అయిదేళ్ల గిరిజన బాలుడికి ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చొరవతో విముక్తి లభించింది. వివరాల్లోకెళితే మనుబోలు మండలంలోని రాజవోలుపాడుకు చెందిన గిరిజన దంపతులకు నలుగురు సంతానం. కొంతకాలం క్రితం కూలి పనుల కోసం కుటుంబంతో కలిసి తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా సిద్ధవరం గ్రామానికి వెళ్లి అక్కడ బాతులు మేపే పనిలో చేరారు. ఈ నేపథ్యంలో రాజేశ్వరికి మరోసారి గర్భం రావడంతో స్వగ్రామానికి వెళ్లేందుకు యజమానిని కోరారు. అతను నిరాకరించారు. దీంతో వారి పెద్దకుమారుడైన అయిదేళ్ల బాలుడ్ని సదరు యజమాని తన వద్దనే ఉంచుకున్నారు. దీంతో వారు ఏమి చేయలేక సొంత గ్రామానికి వచ్చేశారు. బాలుడు మూడు నెలలుగా అక్కడే బాతులు మేపుతూ వెట్టిచాకిరీ చేస్తున్న విషయం కుటుంబ సభ్యులు మడమనూరు గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు పృథ్వీ మల్లికార్జున్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ప్రజా సమస్యల పరిష్కారిక వేదిక జిల్లా కార్యదర్శి బీసీ భాస్కర్‌తో మాట్లాడి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ వెంటనే స్పందించి లేబర్ కమిషనర్‌తో మాట్లాడి బాలుడిని సురక్షితంగా శుక్రవారం తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. దీంతో జిల్లా కలెక్టర్, అధికారులకు బాలుడి కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

దామెర, న్యూస్‌టుడే: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. చౌళ్లపల్లి, హౌజుబుజుర్గు, పెద్దపూర్, నీరుకుళ్ల గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను శనివారం ఆయన పరామర్శించి, వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. నాయకులు సంజీవరెడ్డి, కేశవరెడ్డి, కుమారస్వామి, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆర్థికసాయం అందజేత

దామెర(ఆత్మకూరు): ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన మానగాని రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాజుతో కలిసి పదోతరగతి చదువుకున్న మిత్రులు రూ.50 వేలు, క్వింటన్నర బియ్యంను శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. రాజశేఖర్, జగదీశ్వర్, ప్రశాంత్, శంకర్ పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

కేయూ సర్కిల్, న్యూస్‌టుడే: హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమురయ్య సెమినార్ హాలులో ఈనెల 30న రోహిత్ వేముల చట్టం ఆవశ్యకతపై అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ (ఏఎస్ఏ) ఆధ్వర్యంలో మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ కాకతీయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి దండు నవకిరణ్ తెలిపారు. శనివారం హన్మకొండలో రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సురాశి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

సుబేదారి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు రావు పద్మరెడ్డి అన్నారు. ఫీజు బకాయి, భాజపా లడాయి పేరుతో యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం ఏకశిల పార్కు వద్ద భాజపా, యువమోర్చా ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. తక్షణమే రూ. 15వేల కోట్లు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని

దీక్ష చేస్తున్న భాజపా, యువమోర్చా నాయకులు

డిమాండ్ చేశారు. భాజపా నాయకులు మార్తినేని ధర్మారావు, చాడ స్వాతిరెడ్డి, డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రావుల కిషన్, చింతల రఘుపతి, జయంత్‌లాల్, యువమోర్చా అధ్యక్షుడు పున్నం వేణు, పాల్గొన్నారు.

104.8FM Warangal
104.8 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - రా॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180620, 9000180623

దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

దేవాదాయ శాఖ ఆర్‌జేసీ మల్లెల రామకృష్ణారావు

హనుమకొండ సాంస్కృతికం, న్యూస్‌టుడే: దేవాలయాలకు చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ మల్లెల రామకృష్ణారావు అన్నారు. శ్రావణ బహుళ పాడ్యమి సందర్భంగా శనివారం హనుమకొండలోని చారిత్రక రుద్రేశ్వర వేయిస్తంభాల దేవాలయాన్ని ఆయన కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి నిత్యపూజా కార్యక్రమాలతో పాటు రుద్రాభిషేకం, షోడషోపచార పూజలు నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకం, మారేడు దళ బిల్వార్చనలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో

రామకృష్ణారావు దంపతులకు మహదాశీర్వచనం నిర్వహిస్తున్న అర్చకులు

కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

చూపులేని వారికి వెలుగులు నింపాలి

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: చూపులేని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్‌మోహన్ అన్నారు. 41వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా శనివారం హసన్‌పర్తి ఎంజేపీ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మరణానంతరం కళ్లను దానం చేయడంతో అంధకారంలో ఉన్న ఇద్దరు చూపులేని వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చునని పిలుపునిచ్చారు. ఆరోగ్య విద్యపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. వైద్యులు రామ్‌భార్గవ్, దేవుసింగ్, సురేష్, ప్రతాప్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్‌మోహన్

పార్ట్ టైం అధ్యాపకులకు ముఖ గుర్తింపు హాజరు

కేయూ సర్కిల్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ కళాశాలలు, విభాగాల్లో బోధిస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ముఖ గుర్తింపు హాజరు (ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్) కోసం నమోదు ప్రక్రియను ఈ నెల 31న ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలోని సెనెట్ హాలులో నమోదు ప్రక్రియ కొనసాగుతుందని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సర్క్యులర్ జారీ చేశారు. విశ్వవిద్యాలయ పరిధిలో వారానికి 16 పీరియడ్లు బోధిస్తున్న ప్రతి పార్ట్ టైం అధ్యాపకుడు తప్పనిసరిగా హాజరై ముఖ గుర్తింపు హాజరు కోసం నమోదు చేసుకోవాలని రిజిస్ట్రార్ కోరారు.

ఉచిత విద్యుత్తు కనెక్షన్

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: హనుమకొండ, వరంగల్ విద్యుత్ సర్కిల్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేశామని హనుమకొండ ఎస్ఈ సామ్యానాయక్, వరంగల్ ఎస్ఈ ఆనందం వేరువేరు ప్రకటనలో తెలిపారు. హనుమకొండ పరిధిలోని 98 కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు, వరంగల్ సర్కిల్ పరిధిలోని 919 కేంద్రాలకు కనెక్షన్లు అందించామని తెలిపారు. పిల్లలకు మంచి బోధన జరుగుతుందని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని కేంద్రాలకు విస్తరిస్తామని చెప్పారు.

వీబీ జీ రామ్‌జీతో మరింత ఉపాధి

దామెర, న్యూస్‌టుడే: వీబీ జీ రామ్‌జీ తో మరింత ఉపాధి కల్పించనున్నట్లు ఏపీవో శారద అన్నారు. శనివారం ఊరుగొండలో వీబీ జీ రామ్‌జీ ప్రత్యేక గ్రామసభలో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ప్రస్తుతం వీబీ జీ రామ్ జీ గా మారిందన్నారు. సర్పంచి శ్రీనివాస్, ఉపసర్పంచి శ్రవణ్‌రెడ్డి, కార్యదర్శి రామ్మూర్తి, ఈసీ రాజేష్, టీఏ సురేందర్ పాల్గొన్నారు.

4న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నయీంనగర్, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సెప్టెంబర్ 4న హనుమకొండ కాళోజీ కళా క్షేత్రంలో అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు యాదవ వేల్ఫేర్ ట్రస్ట్ ఛైర్మన్, కుడా మాజీ ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ తెలిపారు. శనివారం హనుమకొండ రాంనగర్‌లోని కార్యాలయంలో వేడుకలకు సంబంధించిన గోడ పత్రికలను గొల్ల, కురుమ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం బాధ్యులు రవీంద్రకుమార్ యాదవ్, సహదేవ్ యాదవ్, రాజుయాదవ్, మాజీ కార్పొరేటర్లు, అఖిల భారత యాదవ మహాసభ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: రాబోయే గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతవరణంలో నిర్వహించుకోవాలని హసన్‌పర్తి ఎస్‌హెచ్‌వో, సీఐ మహేందర్ అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో మండల పరిధిలోని ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి వారితో మాట్లాడారు. పోలీస్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విద్యుత్, స్పీకర్ల వాడకంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు రవి, గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటిన మల్లికాంబ విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, న్యూస్‌టుడే : హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారిణి విశ్వజ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో ముచ్చటించారు. క్రీడల్లో పాల్గొనేలా వారిని ప్రోత్సహించాలన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు.

ఆస్తిపన్ను బకాయిదారులపై చర్యలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా ఆస్తిపన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, రెవెన్యూ రికవరీ(ఆర్ఆర్) చట్టం అమలు చేయాలని గ్రేటర్ వరంగల్ కమిషనర్ వెంకన్న అధికారులను ఆదేశించారు. టాప్-100 పన్ను బకాయిదారుల(డిఫాల్టర్లు) జాబితాను బహిర్గతం చేయాలని కోరారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల విభాగం అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఆస్తిపన్ను, వీఎల్‌టీ, నీటి పన్నుల వసూళ్ల తాజా పురోగతి, బడా బకాయిలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల బకాయిల వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయంలో హడావుడి చేయకుండా, ఇప్పటి నుంచి పన్నుల వసూళ్లను ముమ్మరం చేయాలని కమిషనర్ సూచించారు. పెద్ద మొత్తంలో ఉన్న బకాయిదారులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొత్త ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్‌మెంట్లు పెరగాలి, వాణిజ్య భవనాలకు వెంటనే ఆస్తిపన్ను మదింపు చేయాలని, అపార్టుమెంట్లు, ఇతర నివాస గృహాల పన్ను మదింపు అధికారులు పరిశీలించాలన్నారు. నిర్దేశిత పన్నుల వసూళ్ల లక్ష్యాలు సాధించని ఆర్ఐలు, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు ప్రసన్నరాణి, శ్రీనివాస్, పన్నులశాఖ అధికారి రామకృష్ణ, ఆర్వోలు, ఆర్ఐలు, ఐటీ విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

డివిజన్ కోసం జీఎంకు వినతి

కాజీపేట, న్యూస్‌టుడే: కాజీపేట రైల్వే జంక్షన్‌కు డివిజన్ హోదా కల్పించి, కోచ్ పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవకు వినతిపత్రం అందించారు. హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అంకూష్, సీనియర్ నాయకులు పసునూరి మనోహర్, గుంటి కుమారస్వామి, సంచు అశోక్, ఎన్‌యూఎస్ఐ జాతీయ సమన్వయ కర్త మహ్మద్ రెహమతుల్లాలు కాజీపేటలో రైల్వే సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. బొడగుట్టకు కాలినడక వంతెన, కాజీపేట బస్టాండ్ నిర్మాణంకు స్థలం కేటాయింపు చేయాలని వినతిపత్రంలో కోరారు. గరీబ్‌రథ్, కర్ణాటక సంపర్క్‌కాంతి, టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టులు కల్పించాలని కోరారు.

మనస్తాపంతో వృద్ధుడి ఆత్మహత్య

దామెర(ఆత్మకూరు), న్యూస్‌టుడే: కడుపునొప్పి భరించలేక వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. అక్కంపేట గ్రామానికి చెందిన పెండ్లి సాంబయ్య (70) గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. నొప్పి తగ్గకపోవడంతో మనస్తాపం చెంది శుక్రవారం పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. కుమారుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



సాంబయ్య

మహిళ బలవన్మరణం

కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట మండలం, విష్ణుపురి కాలనీకి చెందిన అల్లెపు సుధాకర్ కూతురు సుష్మకు భువనగిరి జిల్లా, గుండాల మండలం బ్రహ్మణపల్లికి చెందిన ఎస్‌పీఎఫ్ ఎస్సై అలకుంట మల్లేష్‌కు 2018లో వివాహం జరిగింది. గత ఏప్రిల్‌లో మల్లేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. సుష్మ తన తండ్రి సుధాకర్ ఇంటి వద్దనే ఉంటుంది. తన భర్త చనిపోయాక వచ్చిన బెనిఫిట్స్‌తో జల్సా చేస్తున్నావా అని తన మామ నర్సింహ కించపరుస్తూ మాట్లాడారు. సుష్మ మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సుష్మ తండ్రి సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

భీమారం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. కరీమాబాద్‌కు చెందిన మనోజ్, ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన రాజు(45) ఇద్దరు ద్విచక్ర వాహనాలపై భీమారం పలివెల్పుల క్రాస్‌రోడ్డు వద్ద ఢీకొన్నారు. దీంతో మనోజ్‌కు తీవ్ర గాయాలు కాగా రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మనోజ్‌ను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా రాజు మృతదేహన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు.

బహిరంగ ప్రజా ప్రకటన

నా క్లయింట్, శ్రీ మహమ్మద్ ఖాజా అలీమాన్, తండ్రి పేరు మహమ్మద్ ఉస్మాన్, వయస్సు: 44 సంవత్సరాలు, వృత్తి: న్యాయవాది, నివాసం: ఇంటి నెం. 2-5-562, చోటి మసీదు, సుబేదారి, హనుమకొండ జిల్లా వారి ఆదేశాల మేరకు నేను ఈ క్రింది హెచ్చరిక ప్రజా ప్రకటనను జారీ చేస్తున్నాను:

1. నా క్లయింట్ తాతగారు, స్వర్గీయ మహమ్మద్ జాఫర్, తండ్రి పేరు మహమ్మద్ అబ్దుల్ నబీ, 1930వ సంవత్సరంలో 'మహబూబియా పంజేతన్ ఎడ్యుకేషనల్ సొసైటీ' అనే పేరుతో ఒక సంస్థను స్థాపించారు. ఇది తదనంతరం 1958వ సంవత్సరంలో విద్యా ప్రయోజనాల కోసం సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద రిజిస్ట్రేషన్ నెం. 72/1958తో నమోదు చేయబడింది. విద్యా ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ఈ సంస్థ, తదనంతరం 1958లో 'సొసైటీల నమోదు చట్టం' (Societies Registration Act) కింద రిజిస్ట్రేషన్ సం.72/1958తో నమోదు చేయబడింది.
2. ఈ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన 'మహబూబియా పంజేతన్ బాయ్స్ హై స్కూల్'ను స్థాపించారు మరియు సొసైటీ పేరు మీద ఆస్తులను సమకూర్చుకున్నారు. వీటిలో ఎల్లం బజార్లోని మున్సిపల్ ఇంటి నంబర్లు 13-4-84, 13-4-85, 13-4-86 (బాయ్స్ హై స్కూల్, జూనియర్ కాలేజ్) మరియు 13-8-96 (గర్ల్స్ హై స్కూల్) కలిగిన ఇళ్లు మరియు ఖాళీ స్థలాలు; అలాగే సర్వే నం. 524/A పరిధిలోని గొర్రెకుంట వద్ద 10.00 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు నిర్మాణాలు; మరియు ఇంటి నం. 20-11-128 కలిగిన 650 చదరపు గజాల విస్తీర్ణం గల మరో స్థలం ఉన్నాయి. 1981లో ఆయన మరణించే వరకు, ఆ విద్యా సంస్థలతో పాటు ఈ ఆస్తులన్నింటినీ ఆయనే నిర్వహించారు మరియు వాటికి ప్రాతినిధ్యం వహించారు.
3. నా క్లయింట్ తండ్రి, దివంగత మహమ్మద్ ఉస్మాన్ గారు 'మహబూబియా పంజేతన్ ఎడ్యుకేషనల్ సొసైటీ'కి జాయింట్ సెక్రటరీగా పనిచేశారు, మరియు నా క్లయింట్ ప్రస్తుతం ఆ సొసైటీలో సభ్యుడిగా ఉన్నారు. నా క్లయింట్ తాతగారు మరియు తండ్రి మరణానంతరం, సొసైటీలోని ఇతర సభ్యులు అంటే దివంగత మహమ్మద్ జాఫర్ గారి పిల్లలు మరియు కుటుంబ సభ్యులు ఆయన ఆశయాన్ని కొనసాగించారు. 3. 2007వ సంవత్సరంలో, ప్రస్తుత కార్యదర్శి అయిన శ్రీ ఖాజా మహమ్మద్ హసన్ షరీఫ్, మహబూబియా పంజేతన్ ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యాన్ని ఏకపక్షంగా చేపట్టారు. ప్రస్తుత యాజమాన్యం కింద, ఈ సొసైటీ పాఠశాల మరియు కళాశాలను సరైన ప్రమాణాలు మరియు పరిశుభ్రతకు అనుగుణంగా నడపడంలో విఫలమైంది. ఎల్లం బజార్లో ఉన్న భవనం నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థలో ఉంది, మరియు నిర్వహణకు కేటాయించిన నిధులను దుర్వినియోగం చేశారు. అంతేకాకుండా, గొర్రెకుంటలో 10.00 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు నిర్మాణాలను, దానిపై ఉన్న సూపర్ స్ట్రక్చర్లతో సహా, పాఠశాల మరియు కళాశాలను నడపడానికి ఉపయోగించకుండా లీజుకు ఇచ్చారు. లీజు మొత్తాలు మరియు సంస్థ పేరు మీద జరిగిన లావాదేవీలకు సంబంధించిన ఆర్థిక ఖాతాలు అస్పష్టంగా ఉన్నాయి. బ్రైట్ ఎడ్యుకేషనల్ సొసైటీ (మాస్టర్జీ హై స్కూల్)తో లీజు ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతుండగా, క్రెసెంట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ సొసైటీతో లీజు పూర్తి కావస్తోంది.
4. సొసైటీ వ్యవహారాల నిర్వహణలో జరిగిన అవకతవకల కారణంగా అతని నియామకం మరియు యాజమాన్యాన్ని సివిల్ కోర్టులో సవాలు చేశారు. మూడవ తరం సభ్యులు సొసైటీలోకి ప్రవేశించినప్పుడు, నా క్లయింట్ తండ్రి, దివంగత మహమ్మద్ ఉస్మాన్, తనకు తెలియకుండా జరుగుతున్న అవకతవకలను గమనించారు. ఈ చర్యలను ప్రశ్నించినప్పటికీ, ఎటువంటి నివారణ చర్యలు తీసుకోలేదు; తత్ఫలితంగా, ఈ విషయాన్ని ఓ.పి. నెం. పాతది: 01/2019 (కొత్త నెం.: ఎస్.ఓ.పి. 05/2022) ద్వారా చట్టపరంగా సవాలు చేయడం జరిగింది, ఇది ప్రస్తుతం విచారణలో ఉంది. అంతేకాకుండా, ఈ దుర్వినియోగంపై సమాజంలో మరియు మత వర్గాలలో గుసగుసలు వినిపిస్తున్నాయని నా క్లయింటుకు తెలిసింది. ఈ గుసగుసలు సంస్థను కూల్చివేయడం, దాని ఆస్తులను దుర్వినియోగం చేయడం, మరియు యాజమాన్య మార్పుకు ముందు నిర్మించిన సద్భావనను దెబ్బతీయడం వంటి ఉద్దేశాలను సూచిస్తున్నాయి.
5. సొసైటీ యొక్క చరాచర ఆస్తులను పరిరక్షించడానికి మరియు ఈ దుర్వినియోగపూరిత కార్యకలాపాలను సవాలు చేయడానికి, నా క్లయింట్ చట్ట ప్రకారం సాధారణ ప్రజలను మరియు ఆసక్తిగల అన్ని పక్షాలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు:

ఎ. ఇతర సభ్యులందరి అనుమతి లేదా నోటీసు లేకుండా ఏ ఒక్క సభ్యునితోనైనా వ్యవహరించే లేదా లావాదేవీలు జరిపే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా తమ సొంత పూచీతోనే అలా చేయాలి. అటువంటి లావాదేవీలు సొసైటీ యొక్క ఆస్తులు లేదా చిల్లర సంపదలకు కట్టుబడి ఉండవు.

బి. కోర్టు మరియు నా క్లయింట్ యొక్క అనుమతి లేకుండా, సొసైటీ ఆస్తులకు సంబంధించిన ఎలాంటి లావాదేవీలలోనూ పాల్గొనవద్దని ప్రజలకు గట్టిగా హెచ్చరించడమైనది.

సి. ఈ రోజు నుండి నా క్లయింట్ నుండి వ్రాతపూర్వక అంగీకారం మరియు సమ్మతి లేకుండా జరిపిన ఏ లావాదేవీ అయినా చెల్లనిదిగా మరియు సొసైటీకి కట్టుబడి ఉండనిదిగా పరిగణించబడుతుంది. మరియు ఈ విషయంలో గతంలో చేసిన ఏ లావాదేవీలు కూడా నా క్లయింట్‌కు కట్టుబడి ఉండవు & నా క్లయింట్ తీసుకునే ఏవైనా చట్టపరమైన చర్యలకు వారే బాధ్యత వహిస్తారు. అందువల్ల, సొసైటీ యొక్క ఆస్తులు మరియు ఆస్తులను పరిరక్షించడానికి ఈ హెచ్చరిక ప్రజా ప్రకటన జారీ చేయబడింది.

సం/-, కొండూరి పశుపతి ఈశ్వర్‌నాథ్, అడ్వకేట్
ఇం.నెం. 1-7-636, సుబేదారి, హన్మకొండ

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008001791
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008014568